నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

నగరంలో మాజీ మంత్రి పువ్వాడ పర్యటన

ఖమ్మం, నవంబర్ 8: ఖమ్మం నగరంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభ కార్యాలకు హాజరయ్యారు. బోనకల్ రోడ్డు లక్ష్మీగార్డెన్స్‌లో సరిపూడి మురళీధర్ కుమారుడు మణికంఠ విజయ్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బోనకల్ రోడ్ శాంతినగర్‌లో అడ్వకేట్ ఉబ్బలపల్లి నిరోషా లాపామ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎస్ఆర్ గార్డెన్‌లో సుంకర నరసింహారావు కుమార్తె కిరణ్మయి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పగడాల నాగరాజు, బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, బచ్చు విజయ్‌కుమార్, కర్నాటి కృష్ణ, పల్లా రోస్ లీనా, నాగండ్ల కోటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు, బిచ్చాల తిరుమలరావు, దిలీప్, మేకల సుగుణరావు, పల్లా రాజశేఖర్, షకీనా, నరసింహారావు, షేక్ ఉస్మాన్, దయాకర్, మున్నా, చంటి, కిషోర్, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్జేసీ కృష్ణ జన్మదిన వేడుకలు

బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న ఎస్‌బీఐటీ విద్యాసంస్థల అధినేత ఆర్‌జేసీ కృష్ణ

ఖమ్మం ఎడ్యుకేషన్/ ఖమ్మం, నవంబర్ 8: ఎస్‌బీఐటీ అటానమస్, ఆర్జేసీ విద్యాసంస్థల అధినేత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శుక్రవారం ఖమ్మంలోని ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పేదలు, అనాథలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. కళాశాలలో విద్యార్థులు, పార్టీ నాయకులు, అధ్యాపకుల సమక్షంలో జన్మదిన కేక్ కట్ చేశారు. కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి మాట్లాడుతూ కళాశాల చైర్మన్ నేర్పించిన క్రమ శిక్షణ భవిష్యత్‌కు దిక్సూచిలా ఉపయోగపడుతుందన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ప్రిన్సిపాల్, అకడమిక్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఆర్జేసీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ లింగయ్య, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు. తొలుత స్థానిక శివాలయంలో కృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆర్జేసీ కళాశాలలో కేక్ కట్ చేశారు. పలు పార్టీల నాయకులు, విద్యాసంస్థల యజమానులు, ప్రజాసంఘాల నాయకులు కృష్ణని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, బీఆర్ఎస్ నాయకులు ఎర్రా అప్పారావు, డి.రవినాయక్, బొజ్జెడ్ల రామ్మోహన్, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షుడు మద్ది ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కిరణ్, మున్నూరుకాపు సంఘం నాయకులు మాటేటి రవి, పసుపులేటి వెంకట్, బీఆర్ఎస్ యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సోషలిస్టు సమాజ నిర్మాణమే ధ్యేయం: ఎంఎల్

సత్తుపల్లి, నవంబర్ 8: సోషలిస్టు సమాజ నిర్మాణమే తమ పార్టీ ధ్యేయమని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకుడు అమర్లపుడి శరత్ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటంలో అమరులైన వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని కోరారు. మండలంలోని గుడిపాడులో శుక్రవారం జరిగిన అమరవీరుల వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. కార్మికులు, కర్షకుల హక్కుల కోసం ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీను, దుర్గ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్కయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఒంగూరు ఆదాం, S/O. నాగయ్య, వయస్సు :** 49 సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 4-113/ఏ, చండ్రుపట్ల గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు. **షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, చండ్రుపట్ల గ్రామ పంచాయితీ, చండ్రుపట్ల గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణం. 317.2 చ॥గ॥లకు సమానమగు 265.21 చ॥మీ॥ల నివేశన స్థలమున్నూ మరియు దానిలో గల 4-115/1 నెంబరు గల రేకుల ఇల్లు వైశాల్యం. 264 చ॥అడుగులు అందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. : 1251/2024** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : ఇనపనూరి కృష్ణయ్య గారి ఇల్లు, **ఉత్తరం** : ఇనపనూరి పెద్ద వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **దక్షిణం** : పరిగడుపు రాములు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED HELPERS

★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.

NT-335863_All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

14 నుంచి 'నేను.. నా మధిర'

- మున్సిపాలిటీ పరిధిలో 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమం
- సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

చింతకానిలో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం

మధిర/ మధిర (చింతకాని), నవంబర్ 8: మాజీ ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా ఈ నెల 14న నుంచి 'నేను.. నా మధిర' పేరుతో మధిర మున్సిపాలిటీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. స్థానిక మున్సిపల్ అధికారులతో మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు 'నేను నా మధిర – క్లీన్ అండ్ గ్రీన్' అనే కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టాలని సూచించారు. మధిర జూనియర్ కళాశాల స్థలంలో ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించాలని సూచించారు. అనంతరం నీటిపారుదల శాఖ అధికారులతోనూ డిప్యూటీ సీఎం సమీక్షించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, డీఈ నాగబ్రహ్మయ్య, తహసీల్దార్లు రాంబాబు, ఉషాశారద, సునీల్, ఎలిజబెత్, ఆర్అండ్‌బీ అధికారులు, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: భట్టి

ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. చింతకాని మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. ఇక్కడ పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పజల సౌకర్యార్థం రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు రాయల నాగేశ్వరరావు, ఎల్.రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

- కులగణన కోసం జిల్లాలో 5,36,335 కుటుంబాల గుర్తింపు
- మండలాల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లిలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్/ కూసుమంచి (నేలకొండపల్లి), నవంబర్ 8: రాష్ట్ర ప్రజల కుటుంబ అవసరాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లు కూడా జరగకుండా చూడాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఖమ్మం రూరల్ మండలం కోటనారాయణపురంలో శుక్రవారం షేక్ ఇస్మాయిల్ ఇంటికి వెళ్లి కుటుంబ సమగ్ర సర్వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే కోసం జిల్లాలో 5,36,335 కుటుంబాలను గుర్తించామని, అయితే ఇండ్ల జాబితా పూర్తితో సంఖ్య పెరగవచ్చని అన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య

పేదింటి చిన్నారులకు కార్పొరేట్‌కు దీటైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రామన్నపేట పాఠశాలలో 8, 9, 10 తరగతుల బాలికలకు పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా సమకూర్చిన సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం దానవాయిగూడెం సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను సందర్శించిన మంత్రి పొంగులేటి.. పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా దానికి డైనింగ్ టేబుల్, కుర్చీలు అందజేశారు. అనంతరం పిల్లలతో కలిసి అల్పాహారం చేశారు. నేలకొండపల్లి మండలం అనంతనగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను కూడా మంత్రి సందర్శించారు. అక్కడి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అదనపు కలెక్టర్ శ్రీజ, అధికారులు జీ.జ్యోతి, నూరొద్దీన్, నర్సింహారావు, రాంప్రసాద్, కుమార్, ఉషారాణి, సరిత, సోమశేఖర శర్మ, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకే 'సర్వే'

- ఎన్యూమరేటర్లు అన్ని అంశాలనూ పూర్తి చేయాలి: ఎమ్మెల్యే
- జిల్లాలో కొనసాగుతున్న కులగణన.. అధికారుల పరిశీలన..

కూసుమంచిలో ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇస్తున్న అధికారులు

వైరా రూరల్/ వైరా టౌన్, నవంబర్ 8: కుటుంబాల ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేను చేపట్టిందని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పేర్కొన్నారు. వైరా మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన.. స్నానాల లక్ష్మీపురంలో సర్వేను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కుటుంబాల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడంతోపాటు పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకే సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ, కుల గణన సర్వేను చేపట్టినట్లు వివరించారు. అనంతరం వైరాలో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

బోనకల్లులో..

బోనకల్లు, నవంబర్ 8: ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బోనకల్లు తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ సూచించారు. సర్వే శిక్షణపై బోనకల్లు రైతువేదికలో మండల ఎన్యూమరేటర్లకు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

డేటా ఎంట్రీలో జాగ్రత్త: ఎంపీడీవో

కూసుమంచి, నవంబర్ 8: కుల గణన సర్వే అనంతరం ఎన్యూమరేటర్లు తీసుకొచ్చిన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసే క్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా ఉండాలని కూసుమంచి ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. కూసుమంచి రైతువేదికలో ఎన్యూమరేటర్లు, ఇతర సిబ్బందికి శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే

ఖమ్మం, నవంబర్ 8: ఖమ్మం నగరంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం ఖమ్మం అర్బన్‌లో 32,540 కుటుంబాల ఇండ్లకు స్టిక్కర్‌లను అంటించారు. ఇప్పటివరకు మొత్తం 55,697 గృహాలకు స్టిక్కరింగ్ చేశారు. ఖమ్మం అర్బన్‌లో మొత్తం 1,68,875 గృహాలు ఉండగా శుక్రవారం వరకు 32.98 శాతం పూర్తిచేశారు.

సర్వేలో తప్పులు దొర్లొద్దు: ఏఎస్‌వో

కొణిజర్ల, నవంబర్ 8: సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తప్పులు దొర్లనీయొద్దని ఏఎస్‌వో తిరుపతిరావు సూచించారు. మండలంలోని తనికెళ్ల రైతువేదికలో శుక్రవారం జరిగిన ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడి పలు సూచనలు చేశారు.

గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం: సీపీఎం

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

వైరా టౌన్, నవంబర్ 8: ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైరాలోని బోడేపూడి భవన్‌లో శుక్రవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాల వల్ల కార్మికులు, కర్షకుల జీవితాలు రోజురోజుకూ దుర్భరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు చింతనిప్పు చలపతిరావు, మాదినేని రమేశ్, మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని రేవంత్ సర్కారు

వేంసూరు, నవంబర్ 8: రేవంత్ రెడ్డి సర్కారు రైతులను పట్టించుకోవడం లేదని సీపీఎం నాయకులు విమర్శించారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

పీడిత ప్రజల కోసమే మా పోరాటం: సీపీఐ

వేంసూరు, నవంబర్ 8: పీడిత ప్రజల తరపున పోరాడేందుకు తమ పార్టీ పుట్టిందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఏపూరి లతాదేవి అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం తమ పార్టీ పోరాటం చేస్తూనే ఉందని అన్నారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా వేంసూరులో శుక్రవారం ఏర్పాటుచేసిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐ ఉద్భవించిందని గుర్తుచేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై శ్రేణులు పోరాడాలి

కొణిజర్ల, నవంబర్ 8: ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం శ్రేణులు పోరాడాలని సీపీఐ నాయకుడు, మాజీ జడ్పీటీసీ దొడపాటి రమేశ్ పిలుపునిచ్చారు. సీపీఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా మండలంలోని తుమ్మలపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నేడు జిల్లాలో పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం/ సత్తుపల్లి టౌన్/ ముదిగొండ/ రఘునాథపాలెం, నవంబర్ 8: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా జిల్లాలో పలు మండలాల్లో శనివారం వివిధ సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని సంబంధిత అధికారులు శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. సత్తుపల్లి ఐపీడీఎస్ కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8:30 గంటల నుంచి 10:30 గంటల వరకు, ముదిగొండ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి మాధ్యాహ్నం 2 గంటల వరకు, గోకినేపల్లి, మేడేపల్లిలో ఉదయం 9 నుంచి ఉదయం 10 గంటల వరకు, ఖమ్మం బల్లేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఖమ్మం మమత ఆసుపత్రి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయా అధికారులు వివరించారు.

పాఠశాలల అభివృద్ధి కృషిచేయాలి: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నవంబర్ 8: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు సౌకర్యాల కల్పనలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో శుక్రవారం విద్యాశాఖకు సహకరిస్తున్న ప్రభుత్వేతర సంస్థల (ఎన్జీవోలు) ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ఎన్జీవోల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో ఆయా సంస్థలను సమన్వయపరచి పాఠశాలల అవసరాలను తీర్చడానికి ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. తోడ్పాటు అందించే సంస్థలతో సమన్వయం చేయాలని సీఎంఓ యలగందుల రాజశేఖర్‌ను ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున తొలిసారిగా ఇటువంటి చొరవ చూపి అందరిని ఒక వేదికపైకి తేవడం అభినందనీయమని, తమ అభిప్రాయాలు తెలుసుకుని సానుకూలంగా స్పందించినందుకు కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. ఎంబీబీఎస్ సీట్ సాధించిన నిరుపేద విద్యార్థికి హెల్పింగ్ హాండ్స్ పురుషోత్తమ రావు కలెక్టర్ చేతుల మీదుగా చెక్కు అందించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ట , వివిధ ఎన్జీవోస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర పర్యటన

విద్యార్థినిని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర, నాయకులు

పెనుబల్లి/ సత్తుపల్లి (తల్లాడ), నవంబర్ 8: పెనుబల్లి మండలంలోని పలు గ్రామాల్లో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. బయ్యన్నగూడెంలో పామర్తి సత్యం – సత్యవతి దంపతుల కుమార్తె మాధవి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కల్లూరుకు చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రముఖుడు గుర్రం పెద్ద శ్రీనివాసరావు మనువరాలు శ్రీవిభ ఇటీవల అమెరికా నుంచి వచ్చిన ఆమెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, కనగాల వెంకట్రావు, రెడ్డెం వీరమోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట్‌లాల్, మేకల కృష్ణ, షేక్ కమ్లి, కట్టా అర్లప్ప, చారు గుండ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి మెడిసిన్ సీటు.. 'సండ్ర' అభినందన..

నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన తల్లాడ మండలం కుర్నవల్లికి చెందిన ఎక్కిరాల కీర్తిని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అభినందించారు. ఈ మేరకు శుక్రవారం సదరు విద్యార్థినిని శాలువాతో సత్కరించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మిరపలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి: ఏడీఏ

ఖమ్మం రూరల్, నవంబర్ 8: ప్రస్తుత తరుణంలో మిర్చితోటలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాల్సి ఉంటుందని కూసుమంచి ఏడీఏ సరిత, వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్, శాస్త్రవేత్త డాక్టర్ రవికుమార్ అన్నారు. మండలంలోని తెల్దారుపల్లిలో శుక్రవారం వారు పర్యటించారు. గ్రామ రైతులు సాగు చేసిన మిర్చితోటలను ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఈ తోటలకు కొమ్మకుళ్లు తెగులు సోకుతోందని అన్నారు. సకాలంలో గుర్తించి సరైన సస్యరక్షణ చేపట్టాలని సూచించారు. ఏవో ఉమా నగేశ్ పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

కొణిజర్ల, నవంబర్ 8: రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని తనికెళ్ల సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. వైరా వైపు నుంచి ఖమ్మం వెళ్తున్న ద్విచక్ర వాహనం.. ఖమ్మం వైపు నుంచి ఏన్కూరు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న నసీర్, ధరావత్ ధనుశ్‌కుమార్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108 వాహనం ద్వారా ఖమ్మం తరలించారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

'నేడు, రేపు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ'

ఎర్రుపాలెం, నవంబర్ 8: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఈ నెల 9, 10 తేదీల్లో ప్రత్యేక కాంపెయిన్ నిర్వహించనున్నటుల తహసీల్దార్ ఉషాశారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే, అభ్యంతరాలు, చేర్పులు, మార్పులపై కూడా ఆయా ఫారాలు పూర్తి చేసి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు.

'న్యూఇరా'లో టీచర్లకు శిక్షణ తరగతులు

ఆర్‌పీని సన్మానిస్తున్న పాఠశాల బాధ్యులు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 8: నగరంలోని న్యూఇరా పాఠశాలలో సాంఘికశాస్త్ర, గణిత ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. టీ శాట్ కార్యక్రమాలకు స్టేట్ రిసోర్స్‌పర్సన్‌గా ఉన్న వడ్డే చంద్రశేఖర్, వంకరాజు శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంసిద్ధత, బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. చైర్మన్ ఇంజం వెంకట రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పి.భూమేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో వ్యక్తికి 30ఏళ్ల జైలు

ఖమ్మం, నవంబర్ 8: హైదరాబాద్ దబీర్‌పురా పోలీస్‌స్టేషన్‌లో 2022లో నమోదైన బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో సునర్‌గల్లికి చెందిన మీర్ గుల్జార్ అలీ అనే క్యాబ్‌డ్రైవర్‌కు 30 ఏండ్ల కఠిన కారాగార శిక్ష పడింది. దీంతోపాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ నాంపల్లి అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి టీ.అనిత శుక్రవారం తీర్పు వెల్లడించారు. కేసులో విచారణ అధికారిగా ఉన్న ప్రస్తుత ఖమ్మం అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) జి.ప్రసాద్‌రావు తగిన ఆధారాలు సేకరించి నిందితుడికి శిక్షపడడంలో కీలకంగా వ్యవహరించారు.

పోలీసుల అదుపులో దొంగల ముఠా?

ఖమ్మం, నవంబర్ 8: ఖమ్మం టూటౌన్‌లో ఓ ప్రైవేటు బ్యాంక్ ఏటీఎంను ట్యాంపరింగ్ చేస్తూ నగదును తమ ఖాతాల్లోకి బదిలీ చేయించుకుంటున్న అంతర్ రాష్ట్ర ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఎన్ఎస్‌టీ రోడ్‌లోని ఓ ఏటీఎం నుంచి నగదు ఇతర ఖాతాల్లోకి బదిలీ అవుతున్